క్లుప్తంగా

బొడ్రాయి ప్రతిష్ఠాపన మహోత్సవం



కాళేశ్వరం: మహదేవపూర్ మండలం అన్నారం గ్రామంలో శుక్రవారం ఉదయం బొడ్రాయి విగ్రహ పూజా కార్యక్రమం గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా ప్రతిష్ఠ నిర్వహించారు. ఈ సందర్భంగా ఊరుకొలుపు బొడ్రాయి ప్రతిష్ఠ పూజల్లో ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అరుణ, కాటారం ఎంపీపీ రాణిబాయి, సర్పంచ్ వేమునూరి రమాదేవిశేఖర్‌రెడ్డి దంపతులు, ఎంపీటీసీ మంచినీళ్ల దుర్గయ్య, ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోడు పట్టాల పంపిణీ



మల్హర్: మండలంలోని మల్లారం గ్రామానికి చెందిన పోడు రైతులకు ఎంపీడీఓ నరసింహామూర్తి శుక్రవారం పోడు పట్టాలను పంపిణీ చేశారు. మండలంలోని ఎల్‌బీ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన పోడు పట్టాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మల్లారం గ్రామానికి చెందిన 8 మంది లబ్ధిదారులకు గాను ఐదుగురు రైతులకు పట్టా పాసుబుక్‌లను పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రాజు, రైతులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం

చిట్యాల: మండలంలోని కైలాపూర్ గ్రామంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని గర్భిణులు, బాలింతలు, పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ చింతల శ్వేత కోరారు. శుక్రవారం అంగన్‌వాడీ కేంద్రంలోని పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సునీత, అంగన్‌వాడీ టీచర్ రజిత, కవిత, ఆశ వర్కర్ రమ, గర్భిణులు తదితరులు పాల్గొన్నారు.

సభకు తరలిరావాలి

మహదేవపూర్: వరంగల్‌లో నేడు(శనివారం) నిర్వహించే మోదీ బహిరంగ సభకు ప్రజలు తరలిరావాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీధర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రధాన మంత్రి వరంగల్ నగరంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి బహిరంగ సభలో పాల్గొంటారని ప్రజలు కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొనాలని కోరారు.

పాఠశాలలో స్వచ్ఛభారత్

మొగుళ్లపల్లి: మండలంలోని మొట్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం ఎన్‌సీసీ అధికారి గుండెల్లి రాజయ్య ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ఆవరణలోని ముండ్ల పొదలు చెత్తాచెదారాన్ని తొలగించి పాఠశాల ఆవరణను శుభ్రం చేశారు. కార్యక్రమంలో విద్యార్థులు అభిలాష్, జయాదిత్య, సిద్ధు, పవిత్ర, అక్షిత తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

భూపాలపల్లి రూరల్: భూపాలపల్లితో పాటు జంగేడు 33/కేవీ11కేవీ సబ్‌స్టేషన్‌ల మరమ్మతుల పనుల కారణంగా భూపాలపల్లి మున్సిపల్ పరిధిలో నేడు (శనివారం) ఉదయం 8గంటలనుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని భూపాలపల్లి విద్యుత్ ఏఈ విశ్వాస్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

కొనసాగుతున్న సమ్మె



భూపాలపల్లి రూరల్: దీక్షలో పాల్గొన్న తీన్మార్‌మల్లన్న టీం సభ్యులు

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జిల్లా వ్యాప్తంగా పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె శుక్రవారం రెండో రోజు కొనసాగింది. ఈ సమ్మెకు పలు పార్టీల, సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కార్మికులు, నాయకులు మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ ఉద్యోగుల వేతనాన్ని పెంచి వారి కుటుంబాలకు ఆసరాగా నిలువాలని కోరారు. వారిని వెంటనే పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులు వారి న్యాయమైన డిమాండ్లు నెరవేర్చడం కోసం సమ్మె నిర్వహిస్తుంటే ప్రభుత్వం అవేవీ పట్టనట్లుగా వ్యవహరించడమే కాకుండా సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి అనేక రకాల కుటిల ప్రయత్నాలు చేస్తుందని ఆరోపించారు.

– సాక్షి నెట్‌వర్క్

సీఎం కేసీఆర్ సహకారంతో అభివృద్ధి



మొగుళ్లపల్లి: మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

మొగుళ్లపల్లి: సీఎం కేసీఆర్ సహకారంతో నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి అన్నారు. శుక్రవారం మండలంలోని పర్లపల్లి గ్రామంలో రూ.22 లక్షలతో నిర్మించిన రైతు వేదిక భవనం, రూ.18 లక్షలతో జిల్లాలో నిర్మించిన జీవన జ్యోతి గ్రామైక్య సంఘ భవన ప్రారంభోత్సవం, రూ.10 లక్షలతో నిర్మించనున్న రెడ్డి కమ్యూనిటీ హాల్‌కు భూమి పూజ చేశారు. అనంతరం సర్పంచ్ జోరుక ప్రేమలత అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులు వ్యవసాయ అవసరాలు మాట్లాడుకునేందుకు రైతు వేదికలు ఏర్పాటు చేసిందన్నారు. అన్ని కులాలకు కమ్యూనిటీ భవనాలు గ్రామ స్థాయిలో, మండల, జిల్లా స్థాయిలలో నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు. సమైక్య భవనం భూమిపూజ రోజు ఇచ్చిన హామీ ప్రకారం ప్రారంభోత్సవం సందర్భంగా 4 కుట్టు మిషన్లను వరంగల్ జెడ్పీ చైర్‌పర్సన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యార సుజాత సంజీవరెడ్డి, జెడ్పీటీసీ జోరుక సదయ్య, సొసైటీ చైర్మన్ సంపెల్లి నర్సింగరావు, వైస్ ఎంపీపీ రాజేశ్వర్ రావు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి, తహసీల్దార్ సమ్మయ్య, ఎంపీడీఓ కృష్ణవేణి, ఏఓ సురేందర్ రెడ్డి, ఏపీఎం రవివర్మ పాల్గొన్నారు.

పాఠశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే



చిట్యాల: విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

చిట్యాల: మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించారు. గదులలో వెలుతురు ఎక్కువగా ఉండేవిధంగా చూడాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. పాఠశాలలో భోజనం సరిగ్గా పెడుతున్నారా, చదువు ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట జెడ్పీటీసీ గొర్రె సాగర్, సర్పంచ్ పూర్ణ చందర్‌రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆరెపల్లి మల్లయ్య, వీరారెడ్డి, వీరాస్వామి, చిలుముల రమణాచారి, నవీన్, రవీందర్, హరిభూషన్ ఉన్నారు.

వ్యాధులపై అప్రమత్తత అవసరం

మొగుళ్లపల్లి: వ్యాధులపై అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని వైద్యులు తెలిపారు. మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని పాత ఇస్సిపేట గ్రామ పంచాయతీ ఆవరణలో మండల వైద్యాధికారిణి డాక్టర్ నాగరాణి ఆధ్వర్యంలో డాక్టర్ నవత, సంధ్య ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ సరళ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వర్షాకాలంలో మలేరియా, డెంగీ, డయేరియా లాంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందువల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కాచి చల్లార్చిన నీరు తాగాలని, ప్రతి శుక్రవారం డ్రై డే గా పాటించాలన్నారు. ఈ వైద్య శిబిరంలో 55 మందికి పరీక్షలు చేసి ముగ్గురికి రక్త నమూనాలు తీసి ల్యాబ్ పంపించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వెంకట్ స్వామి, సూపర్‌వైజర్ దయామణి, సునిత, భిక్షపతి ఆశవర్కర్లు పాల్గొన్నారు.

ఎడపల్లిలో వైద్యశిబిరం

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం ఎడపల్లి గ్రామంలో శుక్రవారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. కాళేశ్వరం వైద్యాధికారి డాక్టర్ సుస్మిత ఆధ్వర్యంలో వైద్యశిబిరం పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ పరిసరాల పరిశుభ్రత, దోమల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు డ్రైడేను నిర్వహించారు. సర్పంచ్ కుమ్మరి సమ్మయ్య, వైద్యసిబ్బంది రాజరమణయ్య, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.



చిట్యాల: వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న రాకేష్

చిట్యాల: మండలంలోని నవాబుపేట గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఒడితల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రాకేష్ 74 మంది రోగులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజలు రానున్న వర్షా కాలంలో సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని కోరారు. నలుగురి వద్ద రక్త కణాలను సేకరించి ల్యాబ్‌కు పంపించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గొర్రె సాగర్, స్థానిక సర్పంచ్ కసిరెడ్డి సాయిసుధ రత్నాకర్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

భూ సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలి

- వీడియో కాన్ఫరెన్స్‌లో నవీన్‌మిట్టల్



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, జేసీ

భూపాలపల్లి: భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్‌మిట్టల్ సూచించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు, తహసీల్దార్లతో వీడియో సమావేశం నిర్వహించారు. జీఓ 58, 59, 76, 118 కింద భూ క్రమబద్ధీకరణ, ధరణి పెండింగ్ దరఖాస్తులు, ధరణిలో నూతన ఆప్షన్‌పై సమీక్షించారు. నవీన్‌మిట్టల్ పలు సూచనలు చేసిన అనంతరం జిల్లా నుంచి కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడారు. జీఓ 76కింద భూపాలపల్లి జిల్లాలో 1,561 లబ్ధిదారులు 21 లక్షలు చెల్లించారని, 1,529 లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశామని వెల్లడించారు. మిగిలిన 32మందికి త్వరగా పట్టాలు అందిస్తామన్నారు. జీఓ 76 కింద మరో 26 దరఖాస్తులు రూ.లక్ష వరకు చెల్లించాల్సి ఉందని, వారి దగ్గర నుంచి త్వరితగతిన వసూలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. నూతనంగా జిల్లాలో జీఓ 76 కింద 182 దరఖాస్తులు, జీఓ 58 కింద 204 దరఖాస్తులు వచ్చాయన్నారు. వీటిని క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి నిబంధనల ప్రకారం అర్హులను ఎంపిక చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ స్వర్ణలత, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆరోగ్యంపై జాగ్రత్తగా ఉండాలి

- ఐటీడీఏ పీఓ అంకిత్



విద్యార్థులతో మాట్లాడుతున్న పీఓ అంకిత్

కాటారం: గురుకుల కళాశాలల్లో చదువుతున్న విద్యార్థుల ఆరోగ్యంపై ప్రధానోపాధ్యాయులు, వైద్య సిబ్బంది తగిన జాగ్రత్తలు వహించాలని ఐటీడీఏ పీఓ అంకిత్ సూచించారు. కాటారం మండల కేంద్రంలోని గిరిజన బాలికల గురుకుల కళాశాలను శుక్రవారం పీఓ సందర్శించారు. కళాశాలలో వైద్య బృందం విద్యార్థులకు సికిల్ అనీమియా పరీక్షలు నిర్వహిస్తుండగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితిపై ఆరాతీశారు. బాలుర గురుకుల కళాశాలలో సైతం విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులు సక్రమించే అవకాశం ఉంటుందని వైద్యబృందం ఎప్పటికప్పుడు కళాశాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. కళాశాలలో ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం భోజనం అందించాలని నాణ్యతతో కూడిన విద్యను బోధించాలని తెలిపారు. ఉన్నత ఫలితాలు సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. విద్యార్థులతో విద్యాబోధన, మెనూ తదితర విషయాలపై మాట్లాడారు.

నిరుపేదలకు అండగా కేసీఆర్



చెక్కు అందజేస్తున్న జెడ్పీటీసీ గొర్రె సాగర్, తదితరులు

చిట్యాల: నిరుపేదలకు అండగా, వారి అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్న ఏకైక నాయకుడు సీఎం కేసీఆర్ అని జెడ్పీటీసీ గొర్రె సాగర్ అన్నారు. శుక్రవారం మండలంలోని నవాబుపేట, చింతకుంటరామయ్యపల్లి గ్రామాలకు చెందిన నలుగురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయా గ్రామాల్లో జెడ్పీటీసీ గొర్రె సాగర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నిరుపేదలకు అండగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో తోడ్పాటు అందిస్తున్నారని పేర్కొన్నారు. నిరుపేదల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం అన్నారు. పేదల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నాడని రానున్న రోజులలో మళ్లీ ఆయనను ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు ఆరెపల్లి మల్లయ్య, పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్‌రెడ్డి, రైతు బంధు కమిటి మండల కో–ఆర్డినేటర్ రవీందర్‌రావు, డైరెక్టర్లు సురేష్, శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ కసిరెడ్డి సాయిసుధ రత్నాకర్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు సాద రాజు, నాయకులు భద్రయ్య, సారంగం, మాజీ సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి, దామెర రాజు, ప్రవీన్, సుమలత, తదితరులు పాల్గొన్నారు.

ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలి



వివరాలు తెలుసుకుంటున్న జెడ్పీ చైర్‌పర్సన్ శ్రీహర్షిణి

కాటారం:సదరం క్యాంపునకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించాలని జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణిరాకేశ్ వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బందికి సూచించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన సదరం క్యాంపును శుక్రవారం జెడ్పీ చైర్‌పర్సన్ పరిశీలించారు. సదరం క్యాంపులో వైద్య పరీక్షలు కొనసాగుతున్న తీరు, సౌకర్యాలపై ఆరా తీశారు. శిబిరానికి హాజరైన వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. 60 మంది స్లాట్ బుక్ చేసుకోగా అందులో 50 మంది క్యాంపునకు హాజరై పరీక్షలు నిర్వహించుకున్నట్లు మండల వైద్యాధికారిణి మౌనిక తెలిపారు. వైద్యులు డాక్టర్ చందునాయక్, డాక్టర్ దివిజ, రాజునాయక్, డీపీఎం రవి, ఏపీఎం మంజుల, శ్రీనివాస్, తిరుపతి, డీఆర్డీఓ, కాటారం ఇన్‌చార్జ్ సర్పంచ్ నాయిని శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట జనార్దన్, యూత్ అధ్యక్షుడు రామిళ్ల కిరణ్, వైద్యులు డాక్టర్ మౌనిక తదితరులు ఉన్నారు.

సరిహద్దుల్లో పోలీసుల విస్తృత తనిఖీలు



కాళేశ్వరం సమీపంలోని అంతర్రాష్ట్ర వంతెన వద్ద తనిఖీలు చేస్తున్న పోలీసులు

కాళేశ్వరం: నేడు పీఎం నరేంద్రమోదీ వరంగల్ నగరంలో పర్యటన నేపథ్యంలో తెలంగాణ–మహారాష్ట్ర సరిహద్దుల్లోని మహదేవపూర్ మండలం కాళేశ్వరం అంతర్రాష్ట్ర వంతెన వద్ద శుక్రవారం పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. తెలంగాణ, మహారాష్ట్ర నుంచి వచ్చిపోయే వాహనాలు, ఆర్టీసీ బస్సులను క్షుణ్ణంగా తనిఖీలు, సోదాలు చేశారు. అంతర్రాష్ట్ర వంతెన వద్ద సివిల్, సీఆర్‌పీఎఫ్ పోలీసు బలగాలతో నిఘాపెంచారు. అవాంఛనీయ ఘటనలు జరుగకుండా భద్రత చేపట్టారు. అనుమానితులను విచారించారు.

కేంద్రానిది అప్రజాస్వామిక పాలన



భూపాలపల్లి రూరల్: ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు



కాటారంలో..

కాటారం: కేంద్రంలో ఉన్న బీజేపీ, ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అప్రజాస్వామిక పాలన కొనసాగిస్తున్నారని మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఆరోపించారు. రాహుల్‌గాంధీపై నరేంద్రమోదీ కుట్రపూరితంగా వ్యవహరించడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో ప్రధాని దిష్టిబొమ్మను దహనం చేసి జాతీయ రహదారిపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీకి ప్రజల్లో లభిస్తున్న ఆదరణను ఓర్వలేక బీజేపీ, నరేంద్రమోదీ అక్రమ కేసులు బనాయింపజేస్తున్నారని ఆరోపించారు. రాహుల్ గాంధీకి వ్యతిరేకంగా గుజరాత్ కోర్టు తీర్పునివ్వడం వెనుక బీజేపీ కుట్రదాగిఉందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ పంతకాని సమ్మయ్య, యూత్ అధ్యక్షుడు చీమల సందీప్, మహదేవపూర్ జెడ్పీటీసీ గుడాల అరుణ, ఎంపీటీసీలు జాడి మహేశ్వరీ, హట్కర్ రూప ఓంసింగ్, సర్పంచ్‌లు అంగజాల అశోక్, నాయకులు కోసరి భాస్కర్, చీమల రాజు తదితరులు పాల్గొన్నారు.

అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న కేంద్రం

భూపాలపల్లి రూరల్: బీజేపీ ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అయిత ప్రకాశ్ రెడ్డి అన్నారు. బీజేపీ అవలంబిస్తున్న విధానాలను నిరసిస్తూ కాంగ్రెస్ శ్రేణులు శుక్రవారం జిల్లా కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా అయిత ప్రకాశ్ రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు చల్లూరి మధు, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు బట్టు కర్ణాకర్, జిల్లా నాయకులు కొముురయ్య, అంబాల శ్రీను, కౌన్సిలర్ దాట్ల శ్రీను, గజవెల్లి అర్జున్, కాగితోజు రమణాచారి, ప్రధాన కార్యదర్శి కావేటి నరేష్, రాజేష్, రజనీకాంత్ గౌడ్, చుంచుల మహేష్, పవన్, సురేష్, నారాయణ, కృష్ణ, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల: మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి ఆధ్వర్యంలో శుక్రవారం ప్రధానమంత్రి నరేంద్రమోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాహుల్‌గాంధీపై అనర్హత వేటు వేసి గుజరాత్ హైకోర్టులో కక్ష్యపూరితంగా వ్యవహరిస్తు రాహుల్‌గాంధీని జైల్‌కు పంపించే ప్రయత్నం చేస్తున్నందుకు నిరసనగా మోదీ బొమ్మను దహనం చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు ముకిరాల మధువంశీకృష్ణ, గడ్డం కొమురయ్య, దొడ్డి కిష్టయ్య, చిలుకల రాయకోంరు. సంతోష్, సమ్మయ్య, అమరేందర్‌రెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

భూమిపూజ

మల్హర్: మండలంలోని కొయ్యూరు సెంటర్‌లో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహ ఏర్పాటుకు పూలే విగ్రహ కమిటీ సభ్యులు శుక్రవారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. త్వరలోనే జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ప్రతిష్ఠాపన చేయనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు విజయగిరి సమ్మయ్య, ప్రధాన కార్యదర్శి చల్ల కుమారస్వామి, కొయ్యూరు ఉప సర్పంచ్ మమత, ఉపాధ్యక్షుడు ఓదెల బ్రహ్మచారి, ప్రచార కార్యదర్శి ఓదెలు, రామన్న, మంతయ్య, మల్లయ్య, రాజు, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు



గాయాలపాలైన రాజు

కాటారం: రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలైన సంఘటన కాటారం మండలం చింతకాని సమీపంలోని పెద్దవాగు వద్ద శుక్రవారం చోటు చేసుకొంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మహాముత్తారం మండలం మాదారానికి చెందిన గంప రాజు పనుల నిమిత్తం మహాముత్తారం వైపుగా బైక్‌పై వెళ్తున్నాడు. మహాముత్తారం నుంచి కాటారం వైపుగా వస్తున్న భూపాలపల్లి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ద్విచక్రవాహనాన్ని బలంగా ఢీ కొట్టింది. దీంతో రాజు ఎగిరి రోడ్డుపై పడటంతో తలతో పాటు ఇతర శరీర భాగాల్లో తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు 108కి సమాచారం అందించగా చికిత్స నిమిత్తం జిల్లా కేంద్రంలోని వందపడకల ఆస్పత్రికి తరలించారు. రాజు పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎంకు తరలించినట్లు పోలీసుల తెలిపారు. సంఘటనా స్థలానికి వెళ్లి వివరా లు నమోదు చేసుకొన్నామని ప్రమాద ఘటనపై బాధితుడి కుటుంబ సభ్యుల నుంచి ఫిర్యాదు అందలేదని పోలీసులు పేర్కొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు

జిల్లా వ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడులను శుక్రవారం ఘనంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరించి సంబురాలు చేసుకున్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. మందకృష్ణ నాయకత్వంలో ఎస్సీ వర్గీకరణ సాధించేంత వరకు పోరాటం కొనసాగతుందని తెలిపారు.

– సాక్షి నెట్‌వర్క్



కాటారం: జెండా ఆవిష్కరిస్తున్న మంథని సామ్యుల్, నాయకులు



మహదేవపూర్: కేక్ కట్ చేస్తున్న నాయకులు



రాఘవరెడ్డిపేటలో..



మల్హర్‌లో..



భూపాలపల్లి రూరల్: వేడుకల్లో పాల్గొన్న ఎమ్మార్పీస్, ఎంపీఎస్ నాయకులు



రేగొండలో..



మహాముత్తారం: యామన్‌పల్లిలో..

సబ్ రిజిస్ట్రార్‌ను కలిసిన నాయకులు



తస్లీమాను సన్మానిస్తున్న నాయకులు

భూపాలపల్లి రూరల్: జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పడిన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన సబ్‌రిజిస్టర్ మహ్మద్ తస్లీమాను జిల్లా యాదవ సంఘం నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్ కుమార్ యాదవ్, జిల్లా మెడికల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పెంటా సదానందం, సంఘం నాయకులు పోలవేణి అశోక్, మామిడి కుమార్, నలిగేటి సతీష్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
జయశంకర్ భూపాలపల్లి :
9951602872
Office mail : wglsakshiadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
ఎ. మహేష్ (S.R) : 9505555291
పి.చంద్రశేఖర్ (ACO) : 8074606274